# :సర్కిల్ కార్యవర్గ సమావేశములు, తిరుపతి జనవరి 23 మరియు 24 తేదీలు :

సర్కిల్4వ. కార్యవర్గ సమావేశములు 2019, జనవరి 23 మరియు 24 తేదీలలో ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి నగరంలోని శ్రీపాదం రెసిడెన్సీ ఏసీ ఫంక్షన్ హాల్, కొర్లగుంట నందు వైభవముగా జరిగినవి.తిరుపతి భారత దేశములోనే పవిత్ర యాత్ర స్థలము.తిరుపతి నగరం శ్రీవేంకటేస్వరస్వామి గుడికి ప్రసిద్ధి చెందినది. ఇది ఎప్పుడు భక్తులతో రద్దీగా ఉండు ప్రదేశము. మన 4వ. రాష్ట్రమహాసభలు కూడ తిరుపతి నగరంలో 2014 లో జరిగినవి. రాష్ట్ర కార్యవర్గ సమావేశములు మనజాతీయ జండాను మన సర్కిల్ యూనియన్ అధ్యక్షులు అయిన కా॥ కె. కొండలరావు మరియు మన యూనియన్ జండానుమన ప్రధాన కార్యకార్యదర్శి అయిన ప్రియతమ కా॥ చండేశ్వర సింగ్ ఎగురవేయుటతో ప్రారంభమైనవి. రాష్ట్ర నలుమూలలనుండి జిల్లాకార్యదర్శిలు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు, క్రియాశీలక సభ్యులు దాదాపు 200 మంది సమావేశములకు హాజరైనారు. ఈ క్రింది గౌరవ ఆఫీస్ బేరర్లను, ఉన్నత శ్రేణి నాయకులను సర్కిల్ కార్యదర్శి స్టేజిమీదకు ఆహ్వానించెను. 1) కా॥ కె కొండల రావు,రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు,2) కా॥ చండేశ్వరసింగ్, మన యూనియన్ ప్రధాన కార్యదర్శి,3) కా॥ వెలుగూరి. రాధకృష్ణ మూర్తి , ఏఐటియూసి రాష్ట్ర కార్యనిర్వాహకఅధ్యక్షులు,4) కా॥ టి.వి . రమణమూర్తి, ఫెడరేషన్ కార్యదర్శి ,5) కా॥. ఎన్ వి సుబ్రహమణేస్వర రావు, ఆల్ ఇండియా యూనియన్ ప్రత్యేక ఆహ్వానితులు, 6)కా॥ పై మురళి, ఏఐటియూసి జిల్లాకార్యదర్శి,7) కా॥ ఏ ఆర్ సౌందర్యరాజన్, పెన్షన్ అసోషియేషన్ జిల్లాకార్యదర్శి. రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు కా॥ కె కొండల రావు గారి అధ్యక్షతన సమావేశము జరిగినది. కా॥సిహెచ్.చంద్రశేఖరరావు, సర్కిల్ కార్యదర్శి గత కార్యవర్గసమావేశము నుండి అనగా ది.27-4-2018 నుండి సర్కిల్ యూనియన్ & ట్రేడ్ యూనియన్/ ఏయూ ఏ బి కార్య కలాపములపై వివరణాత్మకమైన నివేదికను తెలుగులో సభకు సమర్పించెను. ప్రధానముగా సి.ఎస్. గారి రిపోర్టులో డిశంబర్ 3నుండి జరుగు నిరవధిక సమ్మె నోటిసు, వాటి డిమాండ్స్,సమ్మె వాయిదా పడుటకు దారితీసిన పరిస్థితులు, బిఎస్ఎన్ఎల్ మేనేజ్ మెంటు, డాట్ మరియు కమ్యూనికేషన్స మంత్రివర్యులతో జరిగిన చర్చలు తరువాత ఏయూఏబి లోని ప్రధాన కార్యదర్శిలు అందరి సంయుక్త నిర్ణయము తో పాటు కా॥. ఓ. పి. గుప్త అనుసరించిన హిట్ అండ్ హైడ్ పద్ధతిని ఏయూఏబి అనుసరించెను అని సవివరముగా తెలియజేసెను. తరువాత మన ప్రధాన కార్యదర్శి కా॥. చండేశ్వరసింగ్ గారు మాటలాడుచూ సమ్మె నోటీసు, వివిధస్థాయిలలో జరిగిన చర్చలు, తరువాత పరిణామములు, ఏ.యూ.ఏ.బి.తో ఇని స్టిట్యూషనల్ మెకానిజం మీటింగ్స మొదలగు పరిణామ క్రమములు వివరించెను అంతియేగాక దేశములోని రాజకీయ పరిణామ క్రమములు మన విషయములపై ప్రభావము, మరల కమ్యూనికేషన్స మంత్రిగారికి సమ్మె నోటీసీ 25వ తేదీన జరుగు ఏ.యూ.ఏ.బి. మీటింగు సీరియస్ చర్చలు మొదలగు విషయములు లోతైన అద్యాయముతో సభకు తెలియ జేసెను. తరువాత గౌరవ అతిధిగా హాజరైన ఏఐటియూసి రాష్ట్ర కార్యనిర్వాహకఅధ్యక్షులుకా॥ వెలుగూరి. రాధకృష్ణ మూర్తి గారు మాట్లాడుచూ జనవరి 8,9 తేదీలలో జరిగిన దేశవ్యాప్త సమ్మెలో బిఎస్ఎన్ఎల్ పాల్గొనడం మరియు దేశవ్యాప్త అన్ని ట్రేడ్ యూనియన్స సమస్యలపై పోరాడడం మిక్కిలి ఆనందముగా ఉన్నది అని తెలియ జేసెను. 9వ తేదీన బిఎస్ఎన్ఎల్ ఆఫీసు వద్ద జరిగిన మానవ హారంలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు చూపిన చొరవమానవ హారం తదనంతరం బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ పట్ల ఆనందమును వ్యక్త పర్చెను. భవిష్యత్ లో జరగబోవు బిఎస్ఎన్ఎల్ పోరాటములకు ఏఐటియూసి పూర్తీ మద్దతు ఉండును అని తెలియ జేసెను. రాబోవు కాలములో 4జి స్పెక్ట్రమ్ ఎలాట్మెంట్ , 3వ వేతన సవరణ , బేసిక్ పే పై పెన్షన్ కంట్రిబ్యూషన్ తదితర సమస్యల పై 13 జిల్లలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులపోరాటములతో కలసి ఏఐటియూసి పోరాడును అని తెలియ జేసెను. తరువాత ఏఐటియూసి జిల్లా కార్యదర్శి కా॥ పి.మురళి మాట్లాడుచూ సమయానుకూలంగా అవసరం అయినప్పుడల్లా బిఎస్ఎన్ఎల్ తో కలసి పోరాడుచున్నాము అని తెలియ జేసెను. తరువాత జిల్లాకార్యదర్శిలు, కార్యవర్గ సభ్యులు తమ ఉపన్యాసములలో ప్రధానముగా 3వ వేతన సవరణ గూర్చి తెలియ జేసెను. ముఖ్యముగా డిశంబర్ 3వ తేదీ నుండి జరగ వలసిన సమ్మె వాయిదా పాడుట యందు తమ అసంతృప్తిని వ్యక్త పరచుచూ 3వ వేతన సవరణ ను త్వరిత గతిని సెటిల్ చేయ వలసినదిగా కోరెను. రెండవ రోజు మధ్యాహ్నం మన ప్రధాన కార్యదర్శి మాటలాడుచూ సభ్యులు లేవనెత్తిన అన్ని సమస్యలపై పూర్తిస్థాయిలో వివరణ ఇచ్చెను. వాటిలో భాగంగా రాబోవు లోక్సభ ఎలక్షన్స, 2019 యూనియన్ ఎలక్షన్స, యూనియన్ గుర్తింపులో 51% సీలింగ్ తొలగింపు న్యూ ప్రమోషన్ పాలసీ, హెచ్ ఆర్ పాలసీ, ఐ ఐ యం ,అహ్మదాబాద్ రిపోర్ట్ యూనియన్స/ ఏయూఏబి స్పందన మొదలగు విషయములు వివిరంగా తెలియ జేసెను. తదనంతరం ఆల్ ఇండియా యూనియన్ అఫ్స బేరర్స అయిన కా॥ టి.వి . రమణమూర్తి, కా॥. ఎన్ వి సుబ్రహమణేస్వర రావు గార్లు ఉపన్యసించెను. చివరిగా సర్కిల్ కార్యదర్శి మాటలాడుచూ సభలో లేవనెత్తబడిన ప్రతి సమస్యకు సమాధానం చెప్పెను. వాటిలో భాగంగా 2019-20 సంవత్సర ట్రాన్స్ఫర్ పాలసీ, జి.పి.ఎఫ్, సిసిఎస్,బ్యాంక్, యూనియన్ రికవరీస్, జి.పి.ఎఫ్ ఎడ్వాన్సెస్, విత్ డ్రాయల్స, క్వార్టర్స్ మైంటెనెన్స, కౌన్సిల్ పనివిధానము, ఆర్గనైజేషనల్ మేటర్స తదితర విషయములు గలవు. తరువాత కొన్ని తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదించబడెను. తరువాత సర్కిల్ కార్యదర్శి రొండు రోజులు ఏ లోటు లేకుండా కార్యవర్గ సమావేశములు ఏర్పాటు చేసిన తిరుపతి జిల్లా కార్యదర్శి కా॥ బి.గురప్ప మరియు వారి బృందమునకు ధన్యవాదములు తెలియ జేసెను. అనంతరము తిరుపతి జిల్లా కార్యదర్శి కా॥ బి.గురప్ప గారి ధన్యవాధములతో సభ ముగిసినది.